# బామ్మగారి ప్రపంచయాత్ర

"జ్యేష్ఠ"

దారాసింగ్ కుస్తీలో ఎంత బలవ ప్రచండుడైనా, ఒక్కుమ్మడి మీద పడిన ఇటువంటి పటాలంతో కుస్తీ పట్టగలడా? అందులో జయాపజయాలమాట అటుంచి, అసలు సాహసించగలడా? 'ఆయన' దారాసింగ్‌కంటె నేనేం తక్కువతిన్నానా అన్నట్లు ప్రవర్తిస్తున్నాడు. 'ఆయన' కుస్తీ ప్రదర్శింపబడేచోటు - రాజమండ్రి గోదావరి స్టేషన్ ప్లాట్‌ఫారం. సమయం. అప్పుడే ఎనిమిది గంటల బండి వచ్చిన అపరాహ్ణసమయం. టిక్కెట్టు - రైలు దాటపెట్టుకోడానికి సిద్ధపడిఉండడం. కుస్తీకి ప్రవేశరుసుం - అంగలో ఎముకలు విరిగినా సహించే దైహికస్తోమతూ, ఐదు నిమిషాలు నిర్విరామంగా, ఊపిరి పీల్చుకునే అవకాశం లేకుండా మోచేతి ప్రహారాలు స్వీకరించగల [వాపస్ చేసే వీలులేదు] ఓపికా. ఆయన "ఉన్మాద్గోల్లసిత కుంజర కిశోరం"లా ఒక్కొక్క పర్యాయం రెండు మణుగులకు తక్కువకాని బరువులను అవలీలగా లోనికి విసిరేస్తూ ఆత్మరక్షణా, 'గుప్త' శక్తులా నిర్విరామంగా, నిర్భయంగా కొనసాగిస్తూంటే, అలనాడు "కురుక్షేత్రమున క్రుద్ధ వృకోదరు గదాఘాతమున గజగజలాడిన" లోకంలా ప్లాట్‌ఫారం కంపిస్తోంది; నాకు కంపరం పుడతోంది, "ఇదే విసురుగ" అన్నట్లు ఆయన కరకిసలయస్పర్శగాని తగిలితే నా అవయవాల్లో ఒకటి తక్షణం పింఛను పుచ్చుకునే ప్రమాదం రవచ్చునని.

అంతలో పిడుగులాంటి హాహాకారం, కెనడియన్ ఇంజన్ కంఠంలా నెమ్మదిగా, వినవచ్చింది. ఆ హాహాకారపు సొంతదారు డెవరు? ఇంకెవరు? ఆయనే! బాధతో నేలపై కూలపడి చేత్తో పాదంమీద రాసుకొంటున్నాడు. బలహీనాల శుభసమయం.. అభ్యుదయం! ఆయన బాధతో ఘోషిస్తున్నారు. విజయగర్వం అవిష దరహాసభాసిత సుందరవదనంపై విస్తృతంగా కనిపిస్తుండగా, బామ్మగారు ఆయొక్క రైలుపెట్టె మార్గంలో నెపోలియన్‌లా ఠీవిగా నిలబడారు. మొదటి మహాయోధుడు పక్షపాతం లేకుండా సమంగా పంచిఇచ్చిన అవమాన వైకల్యాలను సానుభూతితో, పరామర్శించుకొంటున్న (ఎవరి గాయాలను వాళ్లే) ప్రయాణీకులు ఒక్కొక్కరే లేచి బండివైపు రాసాగారు.

ఇప్పటి ప్రమాదంముందు ఇందాకటి ప్రమాదం సముద్రంలో నీటిబొట్టు వంటిది. ఎందుకంటే, ఇందాకా (స్వాతంత్ర్యానికి ముందులాగా) అందరి లక్ష్యం ఒకటే. అదే తమ అందరి హక్కు[?]ను దోచుకుంటున్న ఆ యోధుణ్ణి ఐక్యభావంతో ఎదుర్కోవడం. ఇప్పుడట్లా కాదు. ప్రతి ఒక్కడూ తక్కిన అందరితోనూ పోరాడాలి. ఘోరం! నేను ఆ ప్రమాదం ముందే పసికట్టి పెట్టెకి పరుగెత్తేను, నాగరకత ఇచ్చిన బరువుతో ప్రయాణీకులు ప్రవేశించి బామ్మగారికి కోరస్‌లో కంగ్రాచ్యులేషన్లూ, థేంక్సూ ఒక్కమారే సమర్పించారు. ఆ సుదీర్ఘకాయుడు అంతా కష్టపడి తన శరీరం మినహాయించి తక్కిన బరువులన్నీ రైలుపెట్లో పడవేశాడు! ఆయన పాదం కోలుకునేలోగానే రైలు కదిలింది. యుద్ధంలో ఐతే తూనీగలా విహరించేడు కాని, పరుగెత్తి రైలెక్క లేకపోయాడు! "హోల్డాన్" అని మాత్రం అరిచాడు చేతులు ముందుకు సాచి! బామ్మగారు గోదావరిలో మారని డబ్బుకటి వేసి (గోదావరి చూడొచ్చిందా ఏమిటి?) దణ్ణాలు పెడుతున్నారు. అసలు జరిగిందేమిటే అంటే బామ్మగారి పాదరక్ష మహాయోధుని పాదం మందం ఎంతుందో నని పరామర్శించింది.

ప్రయాణీకులకు బామ్మగారిమీద భక్తిభావం కలిగింది. మహామహులైనటువంటి వారు సాధించలేకపోయిన విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని బామ్మగారు సాధించారు! (అందరికీ ఆమె బామ్మగారు కావటంమూలాన, వారందరూ సోదరులు కాలేదా మరి!) "ఎక్కడనుంచి రాక?" ఒకాయన బామ్మగారి మాటని అడిగేడు పొడుం పీలుస్తూ. "నిన్న జనతాలో రాజమండ్రం వచ్చాం ఉత్తర దేశయాత్రనించి" అని బామ్మగారు వెంటనే జవాబిచ్చారు. "అమ్మో!", "అహా!", "అటులనా!", "తమ రొక్కరేనా?" ఇత్యాది శబ్దాలకు బామ్మగారు అభిమన్యుని ఆత్మవిశ్వాసంతో తగురీతి సమాధానాలిచ్చేరు. "అందులో కష్టమేముంది?", "జన్మలో చూస్తాననుకోలేదు", "అవును" "మేం ఎనభైమందిమి పెషల్ పెట్లో వెళ్ళాం." ఇవి అవిష జవాబుల్లో కొన్ని మాత్రమే. శరవేగంతో జడివానలా ఒక్కుమ్మడి వచ్చిన ప్రశ్నపరంపరలను సవ్యసాచిలా ఎదుర్కొని బామ్మగారు శతావధానం చేశారు!

"అక్కడి యిశేషాలేటండి!" ఒక వృద్ధ రైతు నోట్లోంచి చుట్టతీసి ప్రశ్నించి, సవినయంగా పెట్టె బైటకు ఊశాడు. "బదరీకి దగ్గరలో నే శంకరుని నివాసం ఉంది. కాని అక్కడకు వెళ్ళడానికి వీలుపడలేదు." బామ్మగారు యథాలాపంగా పళ్ళు కుట్టుకుంటూ జవాబిచ్చారు. "అయ్యో అంత దూరం వెళ్ళి కైలాసం చూడకుండా వచ్చేశారా!" ఒక యువతి సానుభూతితో అడిగింది. బామ్మగారటు తిరిగి "నువ్వేటే సుబ్బలక్ష్మీ! మీ తమ్ముడు పటాలంలో చేరతాడనుకున్నారు. అక్కడ డేరాడూన్‌లో మిలిటరీ కాలేజీ ఉంది, అక్కడ చేర్పుకుంటారేమో!" అన్నారు.

"నదులన్నీ అక్కడే పుట్టాయి. చిన్న చిన్న పిల్లకాలువల్లాగుంటాయి. ఆ నీళ్ళన్నీ మంచుకరగగా వచ్చినవే. అక్కడెంత చలి అనుకున్నారు!" బామ్మగారు పత్రికా విలేఖర్లతో "కొన్ని యథార్థవిషయాల గూర్చి ఉద్ఘాటించే ప్రధానిపోజులో చిన్న లెక్చరిచ్చారు. అవి విన్నాక యాత్రలు చెయ్యవలసింది వృద్ధులు కాదు, విద్యార్థులే అనిపించింది.

"బామ్మగారూ! బదరీలో దేవుడికి బలి వెయ్యరూ!" ఒకతను అడిగేడు. ఆ పామరుడికి దేవుడి శక్తి సామర్థ్యాలు వెయ్యి పురాలు వేసినా అర్థం కావనుకున్నారేమో బామ్మగారు, కొంటెగానే సమాధానమిచ్చారు. "దేవు డెరవై తలుపుల లోపలుంటాడు. ఆ తలుపులు మూసేస్తే బలెల్లా వేస్తుంది?" ఆ జవాబులో గొల్లుమన్న నలుగురితో బాటు బామ్మగారూ నవ్వేరు.

"అక్కడ కోనేరులలో అడుగున చేపలు పైకి కనిపిస్తాయి. నీళ్లలో కాళ్ళు పెడితే తేళ్లు మందలుగా వచ్చేసాయి. వాటికి పేలాలూ అవీ వేశాం" బామ్మగారు ఆ మధురస్మృతులు తల్చుకొంటూ అన్నారు. "మీ యాత్రల పేరు చెప్పి వాటికింత తిండి దొరికింది. అవి దేవుడిని నమ్ముకొన్నాయి" ఒకతను నేనూ ఉన్నానని అంటూ, నిలబడిచెప్పాడు. బామ్మగారు అతనిమాటలు శ్రద్ధగా వినిన్నైనా నటించకుండా అన్నారు. 'వాటికి మనమే తిండిపెట్టాలా ఏమిటి? అక్కడివాళ్ళే ఇంతపడేస్తారు. మనుషులకే లేంది చేపలకి భక్తేమిటి? అది ఉండ్రాళ్ళమీద భక్తి' ఆవిడకి ఎలా తెలిసిందో ఆ చేపలకి నిత్యం తిండి ఎలా దొరు

సతుందో. మా కాలేజీకి క్రిందటేడు ప్రిన్సిపాలెవరో ఈ ఏటి విద్యార్థులకి తెలియదు!

"ఎంత కర్చవుతుందంటారు?" ఒక బహుసంతానపీడితుడు ప్రశ్నించాడు, రైల్లో కొచ్చిన ప్రతి నేరం సే వస్తువునీ కొనమని పీడించే పటాలంమధ్యనుంచి తలపైకెత్తి! అతనిప్పుడే ఆ డబ్బు చేతపట్టుకొని బ్రతుకు జీవుడా అని బసరికి ఉడాయించటం, అతని కుచేలసంతానం రైలింజల్లా బృందగానం చెయ్యటం, నా ఊహాపథంలో మెరిసింది. "అర సంచీడు రూపాయలుండాలి" బాముగారన్నారు 'అంతమాత్రం తెలియదూ' అన్నట్లు ధ్వనించే ధోరణిలో. ఆ సంఖ్య విన్నాక అతని మైకం వదిలింది. ఐదు వందలే ఉంటే నా కూతురు మెడలో ఆ మూడు ముళ్ళూ వేయించకపోదునా! అనే భావం అతని ముఖంలో సాక్షాత్కరించింది.

"బాముగారూ! దేవుడికోసం అంత కర్చు పెట్టాలా! దేవుడు కోటిలింగాలలో లేడూ? అన్నారంలో లేడూ?"

బాముగారు ఈ ప్రశ్నలోని భావం గ్రహించి రాజనీతి ఉపయోగించారు "అది గ్రహించినవాళ్లు మహాత్ములే. తెలియని వాళ్ళకే ఈ పాట్లు" అన్నారు. ఆ సంసారి నోరు మూసుకున్నాడు.

"మీరా డబ్బుతో ఏ సప్తాహమో చేయిస్తే నలుగురు సుఖించి తిందురుకదా ఓ వారం రోజులు?" మరో ప్రశ్న.

ఆ ప్రశ్నకు సమాధానం దొరక్క నేను బాధపడ్డాను! బాముగారు నవ్వుతూ సమాధానమిచ్చారు "అక్కడ మంచుకొండల్లో బతికేవాళ్లకి ఆధారం మేవేకదూ. ఇక్కడున్నవాళ్లు అడుక్కు నేనా బతుకుతారు. అక్కడివాళ్లని చూసేవాళ్లెవరూ మేం తప్ప?"

"బాజ్ మహాల్ చూశారా?" ఒక విద్యార్థి—కాదు కాదు—ఒక కాలేజీ మనుగడకు ఉపవిధిగా పోలుపడుతున్నానని గర్వించే యువకుడు అడిగేడు. "చూశాను. పాలరాతితో కట్టేరు. ఎంత అందంగా ఉందో! అందులో పొదిగిన రత్నాలూ, మణులు, బంగారపు తురకలు తవ్వుకుపోయారుట" అన్నారు బాముగారు. ఆ విద్యార్థి మొగంలో విజయగర్వం తొంగిచూస్తోంది. "అది కట్టించిందే తురకలు! అక్బరు తన భార్య నూర్జహాన్ జ్ఞాపకార్థం కట్టించేడు" అని "ఏమండీ అక్బరు ముస్లిం కాదూ!" అని నన్నడిగేడు. అవునన్నాను. "అవునా! ముస్లిం కట్టించింది ముస్లిం దోచుకున్నాడుట! అట్లా జరుగుతుందా? మీరే చెప్పండి" అని ఒక విద్యార్థి సవాల్ చేశాడు.

బాముగారు తుపాకి పేల్చినట్టు ఎదురడిగేరు. "గాంధీగార్ని తుపాకితో కాల్చిందెవరూ? హిందువుకాదూ! మొన్న విశ్వాలయంలో జరిగిన దొంగతనానికి పూజారి సాయపడలేదూ? మాట్లాడవేమయ్యా పెద్దమనిషీ! దొంగదచ్చినవాళ్ళకి తురకడబ్బూ, హిందూ డబ్బూ అని ఉంటుందా ఏమిటి?" బాముగారికి తన ప్రతిభని శంకించినందుకు కోపం వచ్చింది! బాముగారు వాదంలో గెలిచినందుకు మా మూగప్రశంసలు పొందారు. ఆ విద్యార్థి తనకు వెన్నముకను ప్రసాదించినందుకు దేవుణ్ణి మనసారా తిట్టుకున్నాడు. తనతల ఎవరికీ కనపడకుండా కిందికి వంచేందుకు వీల్లేకుండా ఈ వెన్నముక ఒకటి, పానకంలో పుడకలాగా?

"బాముగారూ ప్రయాగలో ఏ ఆలయం చూశారు!" ఒక అనధికార విలేఖరి అడిగేడు. "నెహ్రూగారి ఇల్లు చూశా: ఆయన దేవుడు కాదూ? దేశంకోసం ఎంత కష్టపడ్డాడు? ఇప్పుడాయన భార్య పేర ధర్మాసుపత్రి కట్టించేరు." బాముగారు నిజమైన భక్తితో అన్నారు. సెర్వీస్ కమిషన్ పరీక్షలో 'నెహ్రూ పెద్ద ఋణదాత' అన్న పట్టాదారుకీ ఈవిడకీ ఎంత తారతమ్యం- చదువుకున్నవాడికంటే......అని ఊరికే అన్నారా!

"నర్గీస్‌ని చూశారండీ?" ఒకతను సిగ్గుపడుతూ అడిగేడు. "లేదు. పౌరాణిక చిత్రాల్లో వేషాలు వేసిఉంటే కొరాపి మాట్లాడేదాన్ని" అన్నారు బాముగారు. అతను బాధంతా గుండెల్లో దాచేసుకొని,




ప్రఖ్యాతి సినీతార రాజసులోచన ఇలా చెప్పుచున్నది
"నేను నా ముఖ సౌందర్యపోషణకు రెమి వారు
తయారుచేయు వస్తువులనే వుపయోగిస్తున్నాను.
అవి చాలా ఉత్తమమైనవి."

పి. ఆర్. సులోచన

# "తుమ్మెదా ఒకసారి...."

తురగా కృష్ణమోహన్‌రావు

"తుమ్మెదా ఒకసారి మోమెత్తి చూడమని చెప్పవే రాచిలుకతోడ" అంటూ పాడడం ప్రారంభించాడొక గాయకశిఖామణి. తుమ్మడాన్ని గురించి ఎందుకు పాడవలసివచ్చిందో నాకర్థంకాదు. బహుశః ఆయనకు తను బాగా తుమ్మగలనని గర్వం అయి వుండవచ్చు. మనుష్యులకు అనేక రకాల గర్వాలు ఉంటాయిట. పొడుగ్గా ఉన్నానని ఒకరికి గర్వం అయితే పొట్టిగా ఉన్నానని మరొకరికి గర్వం. తను డబ్బు విషయంలో చాలా పొదుపుగా ఉంటానని ఒకరికి గర్వం అయితే తను డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టగలనని వేరొకరికి గర్వం. తనకి ఆత్మగౌరవం, గర్వం ఇత్యాది ఎక్కువగా ఉన్నాయని ఒకరికి గర్వం అయితే అసలు తనకి గర్వమన్నదే లేదని గర్వం మరొకరికి.

పయిన చెప్పానుగా-ఆయనకు బహుశః తను బాగా తుమ్మగలనని గర్వం ఏమోనని? అసలు నన్నడిగితే బాగా తుమ్మగలనని గర్వం కలిగిఉండడంలో అర్థంలేదు. కాని-మనుష్యులనేక రకాలుగా ఉంటారు. వాళ్ళకనేక రకాల గర్వాలు ఉంటాయి. మనమేమీ అనడానికి వీల్లేదు.

నాకు మటుక్కు నాకు తుమ్మడమంటే అదో రకమైన భయం. తుమ్మేటప్పుడు మొహం అష్టవంకరలుగా తయారవుతుంది. స్వతహాగా నామొహం కొంచెం తీరుగా ఉంటుందేమో - ఈసంగతి మా ఆవిడకూడా కాదనడానికి వీల్లేదు! - తుమ్మితే మరీ అసహ్యంగా తయారవుతుంది. ఆవిడగారు అప్పుడప్పుడు నన్ను ఏడిపిద్దామని ప్రయత్నం చేస్తూంటుంది. ఈమధ్యనే ఒకసారి చల్లగా నాపక్కన చేరి అంది: "ఏమండీ! మీరు నిన్న తుమ్ముతోంటే చూశాను. ఎంతో బాగున్నారు. సరిగ్గా దిలీప్ కుమార్ లా ఉన్నారు." నేనా మోసపోయేవాణ్ణి? నాకు తెలియదూ - దిలీప్‌కుమార్ తుమ్ముతూండగా ఆవిడ ఎప్పుడూ చూడలేదని?

ఒకవిషయంలోనుంచి ఇంకోవిషయంలోకి పోయినట్టున్నాను. ఆపాట పాడిన పెద్దమనిషినిగురించి కాదూ చెప్పతున్నాను? ఆయనకు బాగా తుమ్మగలనని గర్వం ఉందనుకోండి. నిజంగా ఆయనకు గర్వమే ఉంటే అవకాశమున్నప్పుడల్లా తుమ్మడానికి ప్రయత్నించాలి! తుమ్ములు వస్తే అప్రయత్నంగానే తుమ్మాలి; తుమ్ములు రాకపోతే అథవా ముక్కు పొడుం పీల్చి అయినా తుమ్మాలి! ఉహూఁ! ఆయన అల్లా చేయడట. తుమ్మితే "ఒకసారి" మాత్రమే తుమ్ముతాడట. "తుమ్మెదా ఒకసారి" మాత్రమే అంటూ మనల్ని జడిపిస్తున్నాడు - ఆయన తుమ్ము ఏదో పెద్దవిలువగలదయినట్టు; ఒక్కొక్కసారి ఒక్కొక్కదానికంటె మనకు ఎక్కువ ప్రసాదిస్తే మనం ఏదో 'వేస్టు' చేసి పారేస్తామేమో అన్నట్టు.

ఇంతేకాదు. "మోమెత్తి చూడమని" అంటున్నాడు. "ఎవరి మోము?" అన్నది ప్రశ్న. తుమ్మేటప్పుడు కర్త - అంటే తుమ్మే పెద్దమనిషి అన్నమాట - రయిల్వే సిగ్నల్ లాగ తలకాయ దింపి తుమ్ముదుకదా? తనికి ఇష్టముఅన్నా లేకపోయినా తుమ్మేటప్పుడు తలకాయెత్తి తుమ్మవలసిందే. ఇంకా 'మోమెత్తి' అనడంలో అర్థమేమిటి? బహుశః కర్త ఇంకోవిధంగా ఉద్దేశించి ఉండవచ్చు. "నేను తుమ్ముతాను; నువ్వు నీ మోమెత్తి చూడు" అని అతని ఉద్దేశ్యం అయిఉండవచ్చు ఎందుకంటే - "నేను తుమ్ముతాను; మోమెత్తి - అంటే నా మోము నువ్వెత్తి - చూడు" అనే కనక కర్త ఉద్దేశ్యం అయితే దానికి చాలా అభ్యంతరాలుంటాయి. ఉదాహరణకు: ఒకటి రెండు చెప్పతాను. తుమ్మడానికి ఎత్తిన మోమును ఇంకా ఎత్తి చూడడం అసంభవం. ఇంకో విషయం, ఏమిటంటే ఒకపక్కన తుమ్ము తుఫానులా ముంచుకొస్తూంటే 'సరిగమ పదనిస' అని పాడుతూ తన మోమెత్తి చూడమని ఎదుటివాళ్ళని అడిగేవరకూ అవకాశం ఎక్కడుంది?

పోనీ కర్త ఉద్దేశ్యం : "తుమ్మెదా ఒకసారి మోమెత్తి - చూడమని చెప్పవే రాచిలుకతోడ" అనేమో అనుకుంటే దానికి కూడా ఒకటి రెండు అభ్యంతరాలున్నాయి. ఎవరికి తుమ్ము వచ్చినా మోమెత్తే తుమ్ముతారు. నా సంగతి నేను చెప్పానుగా! అందరూ అంతే. మాఇంటిపక్కని వెంకయ్యగారి తమ్ముడు తుమ్మడంటే మొహం 270° కోణంలో ఎత్తి మరీ తుమ్ముతాడు. మొహం ఎంత ఎత్తుతారు అన్నది ప్రశ్న కాని; ఎల్లరూ మొహంఎత్తి మరీ తుమ్ముతారన్నది పరమసత్యం. మరి ఈ కర్త ప్రత్యేకంగా తనే "మోమెత్తి" తుమ్మేటట్లు చెప్పకోడం దేనికి?

ఈపాటకి అసలు కారణమేమిటో నాకు తెలుసు. ఏమిటో ఒకనిమిషం ఆగి చెప్పతానుండండి.

అయితే ఇంతవరకూ కర్తనుగురించి - అంటే తుమ్మబోతూన్న ఆ పెద్దమనిషినిగురించి - ప్రస్తావించాం. ఇక కర్మను గురించికూడా ఆలోచిద్దాం. "తుమ్మెదా... చెప్పవే!" ఎవరితోటి? రాచిలుకతోటి! మిమ్మల్ని అడుగుతున్నానని ఏమనుకోకండి కాని మీ రెప్పుడెయినా చిలకతో తుమ్మడాన్నిగురించిమాట్లాడేవాళ్ళను చూశారా? నేను చూడలేదు. కర్తకూడా చిలక నుద్దేశించి ఈ పలుకులు పలికేడని నేను అనుకోను. ఇందులో అంతరార్థ మేదో ఉంది.

## బామ్మగారి ప్రపంచయాత్ర

దాన్ని మరిచిపోయేందుకు సిగరెట్ వెలిగించాడు.

"అయితే బామ్మగారు ప్రపంచయాత్ర చేశారన్నమాట! బదరీకి అవతల ఇంకేం లేదుట!" ఒకడన్నాడు. ఆ ఘనత ఎందుకు కాదనాలి అని "అవును. బదరీతో ప్రపంచం ఆఖరు" అన్నారు బామ్మగారు. ప్రపంచం ఐదు ఖండాలు అని తెలిసిఉన్న దుర్జనులు కొందరు పొట్టలు పగిలేలా నవ్వేరు.

బెజవాడలో బామ్మగారికి టిక్కెట్టు తీసి పెట్టాను. బామ్మగారు "మహారాజువౌతావ"ని దీవించారు. "మహారాజుగా పుట్టడం సులభంకాని అవడం చాలా కష్టం" అన్నాను (నేను మహారాజునౌతే మిమ్మల్ని మంత్రిగా వేసుకోనా! అనుకొని). దానికి బామ్మగారు "అట్లాగనకు నాయనా! చీనా అనేది ఎక్కడో ఉందనుకుంటామా! హిమాలయాలు దాటి చీనా వెళ్ళచ్చు. నీకూ అదృష్టం అలాగే దగ్గరలో ఉందేమో" అన్నారు.

నేను తెల్లబోయాను. ★